ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 30-06-2025 సమయం 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. సంగారెడ్డి జిల్లా పాషమైలారం పారిశ్రామిక వాడలోని ఒక రసాయన పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు ఘటనలో సుమారు 35 మంది కార్మికులు గాయపడ్డారు.
2. ఫ్యూచర్ సిటీకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.
3. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రేపు మధ్యాహ్నం ప్రజా భవన్ లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు.
4. రాష్ట్రంలో మూడు రోజుల పాటు తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

BLAST ACCIDENT

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని ఒక రసాయన పరిశ్రమలో ఈ ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 35 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని, అందులో ఆరుగురికి పైగా మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. పోలీస్ అధికారులు మరణాల సంఖ్య ధృవీకరించవలసి ఉంది. రెండో షిప్టు ప్రారంభ సమయంలో ఉన్నట్టుండి పేలుడు సంభవించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిజేస్తున్నారు. భారీ ఎత్తున ఎగిసిపడుతున్న మంటలను 8 ఫైరింజన్లతో అదుపు చేశారు. ఘటన స్థలం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

(PTC - SANGAREDDY)

CM BLAST

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.

PN

సీఎం ఫ్యూచర్ సిటీ

ఫ్యూచర్ సిటీకి అసరమైన భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి నిన్న రాత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడూతూ ఫ్యూచర్ సిటీలో డెటా సెంటర్ల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అధికారులకు సూచించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రానికి వచ్చే పారిశ్రామిక వేత్తలు ఎవరూ కూడా వెనక్కి వెళ్లడానికి వీలు లేని విధంగా నిర్ధిష్ట కార్యాచరణ

అమలు జరగవలసి ఉందన్నారు. ఫ్యూచర్ సిటీలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం అంతర్జాతీయ స్థాయి స్పోర్ట్స్ ఆర్కిటెర్చర్ ను నియమించుకోవాలని సూచించారు.

డెస్క్

BJP

బీజేపీ రాష్ట్ర సారథిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్రావు పేరును అధిష్ఠానం ఖరారు చేసింది. పార్టీ అధ్యక్ష పదవికి రామచందర్రావును నామినేషన్ వేయాలని ఆదేశించింది. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆయన నామినేషన్ను దాఖలు చేయనున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని పేరును అధికారికంగా రేపు ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియ అంతా హైదరాబాద్ లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి శోభా కరంద్లాజే నేతృత్వంలో జరగనుంది.

(DESK)

PCC CHIEF

జులై 4 వ తేదీన ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నారని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి ఆయన ఎల్ బి స్టేడియంలో సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. సభలో గ్రామ శాఖ అధ్యక్షుల నుండి రాష్ట్ర స్థాయి నేతల వరకు సుమారు 25 వేల మంది పాల్గొంటారని తెలిపారు.

(DESK)

HARISH RAO

రాష్ట్రంలోని గురుకులాలు నిర్వీర్యం అవుతున్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ పట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందన్నారు. గత ఆరు మాసాలుగా కాంట్రాక్టర్లకు మెస్ బిల్లులు చెల్లించని కారణంగా విద్యార్థులకు కోడిగుడ్లు, మాంసం, అరటి పండ్ల సరఫరా నిలిచిపోయాయని ఒక ప్రకటనలో తెలిపారు.

(DESK)

UTHAM KUMAR REDDY

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రేపు మధ్యాహ్నం 3 గంటలకు ప్రజా భవన్ లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, వివిధ కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. బనకచర్లతో తెలంగాణకు జరిగే అన్యాయం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చేసిన ప్రయత్నాలతోపాటు ప్రజాప్రతినిధులందరికీ వాస్తవాలు తెలిపే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

(PN)

ASIFABAD - OPARATION MUSKAHN

ఆసిఫాబాద్ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ తెలిపారు. రేపటి నుండి ప్రారంభం కానున్న ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణపై జిల్లా పోలీసులతో ఆయన సమావేశం

నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం 51 కేసుల్లో బాలబాలికలను రక్షించామన్నారు. జిల్లాలో బాలల రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

బైట్ - జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్

(PTC)

SRISIALM PROJECT

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది. ఈ రోజు ఉదయం జూరాల నుంచి 1.56 లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరిందని అధికారులు తెలిపారు. శ్రీశైలం గరిష్ట నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 872 అడుగుల మేర నీటి నిల్వ ఉందని తెలిపారు. కాగా, జూరాల ప్రాజెక్టుకు వరద క్రమంగా కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 318 మీటర్లు కాగా ప్రస్తుతం 317 మీటర్ల వరకు నీరు వచ్చి చేరింది. జూరాల ఎగువ, దిగువ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

( PTC – NAGAR KURNOOL)

KARIMNAGAR - OPARATION MUSKAHN

కరీంనగర్ జిల్లాను చైల్డ్ ఫ్రెండ్లీ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి పర్వీన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. రేపటి నుండి నెలాఖరు వరకు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారుల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్లు పర్వీన్ మా ఆకాశవాణి ప్రతినిధికి తెలిపారు

1) దుర్థాన పర్వీన్............... బైట్

( PTC)

JUNIOR DOCTORS

వైద్య కళాశాలల్లోని జూనియర్ డాక్టర్ల స్టైపెండ్‌ను 15 శాతం పెంచుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జీవో 90ను విడుదల చేసూ ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూ ఉత్వర్వులిచ్చారు. పెంచిన స్టైపెండ్స్‌ను ఇకపై ప్రతి నెలా 10వ తేదీన చెల్లించాలని మంత్రి దామోదర రాజనరసింహ అధికారులను ఆదేశించారు. దీంతో ఈ రోజు నుండి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు జూనియర్ డాక్టర్లు ప్రకటించారు. తమ సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో జరిపిన చర్చలు సఫలమయ్యాయని పేర్కొన్నారు.

(PTC - SANGAREDDY)

TS RAINS

రాష్ట్రంలో మూడు రోజుల పాటు తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. ఈ రోజు ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో బలమైన ఈదురు గాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కాగా, బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, రానున్న రోజుల్లో ఇది ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఝార్ఖాండ్ వైపు ప్రయాణించే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్ర తెలిపింది.

(PN)